ప్రజాశక్తి

ఆదివారం 29 జనవరి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

బాలోత్సవంలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

చిత్రమాలిక 8వ పేజీలో

సృజనాత్మకతను ప్రోత్సహించాలి

పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు ఉయ్యూరులో ఘనంగా బాలోత్సవం

ప్రజాశక్తి - ఉయ్యూరు : విద్యార్థినీ విద్యార్థుల అభిరుచులను, ఆసక్తిని, సజనను, జ్ఞాన తష్ణను ప్రోత్సహించే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. ఉయ్యూరు బాలోత్సవం పిల్లల పండుగ-2023 స్థానిక శ్రీ శ్రీనివాస విద్యాసంస్థలు కళాశాలలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ బాలో ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్‌సి లక్ష్మణరావు ప్రారంభోపన్యాసం చేస్తూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపైనా అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ సృజనాత్మకతను పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్, టివిలకు అంకితం అవుతున్నారని ఈ పద్ధతులు మంచిది కావని అన్నారు. విద్యార్థులకు సాంస్కతిక కార్యక్రమాలు, ఆటపాటల్లో భాగస్వామ్యం కావడం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాయామం, శారీరక శ్రమ తగ్గిపోతున్నాయని చెప్పారు. ఈసందర్భంగా బాలల ఉత్సవం పిల్లల పండుగను ప్రారంభించారు. మాజీ పిడిఎఫ్ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉరుకులు పరుగుల జీవితంలో మానవ సంబంధాలు బలహీనపడుతున్నాయని అన్నారు. తొలిసారిగా ఉయ్యూరులో బాలోఉత్సవం నిర్వహించడం

(మిగతా 6లో)

ఎంపి బాలశౌరి పిఎపై

ఎంఎల్‌ఎ సింహాద్రి అనుచరుల దాడి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, అవనిగడ్డ

బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి వ్యక్తిగత సహాయకుడు గరికపాటి శివపై అవనిగడ్డ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్‌బాబు కుమారుడు, మేనల్లుడు, అనుచరులు విరుచుకుపడ్డారు. చెప్పలతో కొట్టారు. ముష్టిఘాతాలు కురిపించారు. ఎంపి, ఎంఎల్‌ఎ, నాబార్డు ఛైర్మన్ సమక్షంలోనే ఈ దాడి జరిగింది. అవనిగడ్డ డిఎస్‌పి, పోలీసులు దాడిని నిలవరించే ప్రయత్నం చేశారు. ఈఘటనకు సంబంధించి స్థానికుల కథనం ఇలా ఉంది. నాగాయలంక మండలం రేమాలవారిపాలెం పంచాయతీలోని మార్కెట్ యార్డు ఆవరణలో నాబార్డు ఛైర్మన్ కె.వి.షాజీ ఆధ్వర్యంలో శనివారం మత్స్య, డ్వాక్రా సంఘాల సభ్యులకు చెక్కుల పంపిణీ, కెడిసిసిబి నూతన భవనం శంకుస్థాపన జరిగాయి. ఈ కార్యక్రమానికి నాబార్డు ఛైర్మన్ కె.వి.షాజీ, ఎంపి ఎంపి బాలశౌరి, ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్‌బాబు హాజరయ్యారు. వీరి వెంట బాలశౌరి వ్యక్తిగత సహాయకుడు గరికపాటి శివ, ఎంఎల్‌ఎ అనుచరుడు, దివి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ కడవకొల్లు నరసింహారావు వచ్చారు. గత ఏడాది అక్టోబర్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవనిగడ్డ పర్యటనకు వచ్చిన

(మిగతా 6లో)

ఎంపిపై దాడి చేస్తున్న ఎంఎల్‌ఎ అనుచరులు

చెక్కులు పంపిణీ చేస్తున్న నాబార్డు ఛైర్మన్ షాజి, చిత్రంలో ఎంపి బౌలశౌరి, ఎంఎల్‌ఎ సింహాద్రి, జడ్‌పి ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక తదితరులు

కెడిసిసిబికి నాబార్డు ఛైర్మన్ శంకుస్థాపన

ప్రజాశక్తి - నాగాయలంక : నాగాయలంక మండలంలో రూ.60 లక్షలతో నిర్మించనున్న కెడిసిసి బ్యాంకు, పిఎసిఎస్ షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు శనివారం నాబార్డు ఛైర్మన్ కె.వి.షాజి శంకుస్థాపన చేశారు. అనంతరం మత్స్య మిత్ర గ్రూపులు, ఫిష్ ఆంధ్ర స్కీమ్‌లకు కష్ణాజిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి చేతుల మీదుగా రుణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, కెడిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవిఎస్.నాగిరెడ్డి, ఆప్కాబ్ ఛైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ, జడ్‌పి ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక రాము, జెసి అపరాజిత సింగ్, పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి అమరావతి బాలోత్సవం

వార్త 6వ పేజీలో

కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై

సమగ్ర చర్చ అవసరం

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజా సమస్యలను సమగ్రంగా చర్చించి, వాటి పరిష్కార వేదికగా కౌన్సిల్‌ను నిర్వహించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. స్థానిక గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో ఆపార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం ఈనెల 31న జరుగుతున్న నేపథ్యంలో ప్రజల సమస్యలపై చర్చించాల్సిన బాధ్యత ప్రజా ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. వివిధ రకాల పన్నుల భారాలతోపాటు అభివృద్ధి లేమి, నిధుల కొరత, నిలిచిపోయిన అభివృద్ధి పనులు, అధ్వానంగా ఉన్న రోడ్లు, పారిశుధ్యం, కార్మికులపై పని భారం, మంచినీటి మీటర్ల బిగింపు వంటి అనేక అంశాలపై సమగ్రంగా చర్చ జరిగేలా చూడాలన్నారు. మంచినీటి సరఫరా బాధ్యత నుంచి విఎంసి వైదొలిగి, ప్రయివేటు ఏజెన్సీ ద్వారా నిర్వహించడమే గాక, ప్రతి లీటర్‌కు రేటు నిర్ణయించి సొమ్ము చేసుకోవడానికి అధికారపక్షం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే మధురానగర్ వంటి ప్రాంతాల్లో ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా నీటి మీటర్లను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ఈప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని, లేకపోతే ప్రజలను, వివిధ రాజకీయపక్షాలను కలుపుకుని ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కేంద్రం ప్రవేశపెట్టిన అమృత్ పథకం అమలు చేయడం ద్వారా ఆస్తి (ఇంటి) పన్ను రూ.250 ఉంటే నీటి చార్జీలు 50 శాతం పెరుగుతాయన్నారు. అలాగే రూ.250పైన ఆస్తి పన్ను వచ్చిన వారికి 100 శాతం నీటి చార్జీలు వసూలు చేస్తారన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్, చిత్రంలో బోయి సత్యబాబు

గ్రూప్ ఆఫ్ అపార్టుమెంట్స్ (బల్క్)కు 150 శాతం, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు 200 శాతం, పరిశ్రమలకు 150 శాతం నీటి చార్జీలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా రద్దు చేసిన 4 వేల సామాజిక పింఛన్లను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజాధనంతో నిర్మించిన వేలాది టిడ్కో గృహాలను లబ్ధిదారులకు తక్షణమే లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. అలా చేయకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో గృహ ప్రవేశాలు చేస్తామన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇబ్బందిగా ఉన్న ఎఫ్ఆర్ఎస్ మస్టర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పెరిగిన పని భారానికి అనుగుణంగా ప్రతి విభాగంలో కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సమావేశాలకు మీడియాను అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ ప్రతి అంశంపై ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చ జరగాలని, ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం కల్పించాలని కోరారు. టిడ్కో గృహాల కేటాయింపు దగ్గర నుంచి ఇళ్లరిజిస్ట్రేషన్, ఇళ్ల పట్టాల మంజూరు తదితర అంశాల్లో అధికార వైసిపి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.

నీటి మీటర్లు ఏర్పాటు చేయొద్దు

● మధురానగర్ పసుపుతోటలో నీటి మీటర్లను పరిశీలించిన సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి-విజయవాడ : నీటి మీటర్లను రద్దు చేసి, పేద ప్రజలకు ఉచితంగా మంచినీటిన సరఫరా చేయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు వైసిపి పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు. నీటి మీటర్లు బిగిస్తున్న స్థానిక మధురానగర్ పసుపుతోటలో పలు నీటిమీటర్లను ఆపార్టీ సీనియర్ నాయకులు కృష్ణమూర్తితో కలిసి శనివారం స్థానిక ప్రజల నుంచి సమాచారం అడిగి పరిశీలించారు. భారమైన నీటి మీటర్లను తాము వ్యతిరేకిస్తున్నట్లు స్థానిక ప్రజలు సిపిఎం నేతల వద్ద స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ...ప్రజలకు భారంగా తయారయిన నీటి మీటర్ల వ్యవస్థను తక్షణమే రద్దు చేసుకోవాలని లేనట్లయితే స్థానిక ప్రజలను కలుపుకొని ఉద్యమించాల్సి వస్తోందని హెచ్చరించారు. నీటి మీటర్ల వ్యవస్థను రద్దు కోరుతూ ఈ నెల 31న జరుగుతున్న కౌన్సిల్ సమావేశం అజెండాలోకి సిపిఎం తరుపున ఒక ప్రతిపాదనను పంపించడం జరిగిందన్నారు.అయితేఈ అంశంపై సమగ్రంగా చర్చించి, నష్టదాయకమైన, ప్రజలకు భారమైన నీటి మీటర్లపై తాము పెట్టిన ప్రతిపాదనను ఆమోదిస్తూ ఈ వ్యవస్థను రద్దు చేయాలనే దిశగా కౌన్సిల్ తీర్మానించి, ప్రభుత్వానికి పంపించి ప్రజల పక్షాన నిలబడుతుందో...లేదా భారాలు బిజెపి పక్షాన నిలుస్తుందో అధికార వైసిపి స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఏడాదికి ఏడు శాతం చొప్పున పెంచిన కారణంగా ఇప్పటికే 70 శాతం నీటి పన్ను

చార్జీల మోత నగర ప్రజలు భరించక తప్పడం లేదని పేర్కొన్నారు. నీటి మీటర్లను ప్రవేశింప చేస్తే చార్జీలకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని, సామాన్య, పేద ప్రజలకు మంచినీటిని దూరం చేసే ప్రమాదం లేకపోలేదన్నారు.కృష్ణానది పక్కనే ఉన్న విజయవాడలో నీటి మీటర్ల వ్యవస్థను తీసుకొచ్చి, ఒక ప్రయివేటు ఏజెన్సీకి నీటి సరఫరా దాని నిర్వహణను ఒక ప్రయివేటు ఏజెన్సీకి అప్పగించాలని అధికార వైసిపి నిర్ణయించిందన్నారు. ఇప్పటికయినా నీటి మీటర్ల వ్యవస్థను రద్దు చేయకుంటే, దానికి వ్యతిరేకంగా ఉద్యమించడం జరుగుతుందని హెచ్చరించారు.

నాబార్డ్ చైర్మన్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న ఉదయభాను

నాబార్డ్ చైర్మన్‌ను కలిసిన ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : గన్నవరం ఎయిర్‌పోర్టులో నాబార్డ్ చైర్మన్ కె.వి షాజీ, పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరిలను జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను శనివారం మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధిపై వినతిపత్రం అందజేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గం వ్యవసాయ ప్రాంతం కావడంతో రైతులు రాకపోకలు సాగించేందుకు పంచాయతీరాజ్ రహదారులు అభివద్ధి చేయాలని, ఈ ప్రాంతం తెలంగాణ రాష్ట్రానికి పక్కనే ఉండడంతో రోడ్లు భవనాల రహదారులు అభివద్ధి చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పలు రోడ్డైన షేర్ మొహమ్మద్ పేట నుండి గంద్రాయి రోడ్డుకు 16 కోట్ల రూపాయలు, జగ్గయ్యపేట నుండి బలుసుపాడు, గరికపాడు రోడ్డుకు 18 కోట్లు, వేమవరం నుండి పెనుగంచిప్రోలు రోడ్డుకు 10 కోట్ల రూపాయలు, మాగల్లు నుండి రుద్రవరం రోడ్డుకు 2 కోట్ల 50 లక్షల రూపాయలు మొత్తంగా 46 కోట్ల 50 లక్షల రూపాయలు నాబార్డ్ నుండి అందివ్వాలని కోరుతూ వారికి ప్రతిపాదనలు సిద్ధం చేసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు కెవి షాజీ సానుకూలంగా స్పందించరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పఠాన్ గౌస్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణానికి గౌస్ డ్రైవింగ్ స్కూలు అధినేత పఠాన్ గులాం గౌస్ కు గురువారం డాక్టరేట్ లభించింది. హెచ్ఎస్ సి యూనివర్శిటి (హోలీ స్పిరిట్ క్రిస్టియన్ అసోసియేషన్)అనుబంధ స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్శిటీ టెక్సాస్, యుఎస్ఎ వారు గులాం గౌస్ సేవలను గుర్తించి రాజమండ్రిలో డాక్టరేట్ అందజేశారు. 2011 సంవత్సరం నుండి గౌస్ డ్రైవింగ్ స్కూలు నుండి వచ్చే ఆదాయాన్ని కొంత మొత్తం ప్రతి నెల నిరుపేదల పెళ్ళిళ్ళకు, నిరుపేదలకు సహాయం చేయటం,పలు సామాజిక సేవలు చేయటం గౌస్ ముందండటం పట్ల యూనివర్శిటీ టెక్సాస్ వారు గుర్తించి గౌస్ కు డాక్టరేట్ అందజేశారు.

కాలనీల్లో మౌలిక వసతుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : హౌసింగ్ డే సందర్భంగా మండల పరిషత్ అభివద్ధి అధికారి టి.ఎస్.జయచంద్ర ఆద్వర్యంలో శనివారం మండలంలోని బూదవాడ, బండిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో మండల పరిషత్ ప్రత్యేకాధికారి బి.బాలాజీ కుమార్ సమక్షంలో హౌసింగ్ లే అవుట్‌లలో మౌళిక వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో మండల హౌసింగ్ ఏ.ఈ. ఎన్.వి.ఎస్.ప్రకాశరావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.**ప్రజాశక్తి -తిరువూరు :** హౌసింగ్ డేలో భాగంగా తిరువూరు లోని జగనన్న కాలనీలో కమిషనర్ డి బాలకష్ణ శనివారం పర్యటించి లబ్ధిదా రులతో మాట్లాదారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచిం చారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలి యజేయండి పేర్కొన్నారు. ఈకార్యక్ర మంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ , హౌసిం గ్ డిఈ, ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో...

ఫేస్ యాప్ హాజరు నుంచి మినహాయించాలి

ప్రజాశక్తి-విజయవాడ : ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డ్స్ కు ఫేస్ హాజరు పద్ధతిని మినహాయించాలని సీఐటీయూ తూర్పు నగర అధ్యక్షులు వివి రాజు అన్నారు. శనివారం ఆయన ఆస్పత్రిలో సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో గత 15 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నటువంటి కార్మికులకు ఇటువంటి ఫేస్ ఐరిష్ పెట్టడం వలన వారికి రావలసినటువంటి పథకాలు పోతాయని భయాందోళనలో ఉన్నారని వారు అన్నారు. ఈ విషయమై ఉన్నత అధికారులు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ విషయంపై

ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు స్పందించి ఈ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కి మినహాయించాలని వారు కోరారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు : వైసిపి

ప్రజాశక్తి-మైలవరం : వెల్లటూరులో అభివద్ధిని చూసి ఓర్వలేకే తెలుగుదేశం పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని పలువురు వైసిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం వెల్లటూరు గ్రామ సర్పంచ్ ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడుతూ గతంలో తెదేపా నాయకులు నీరు చెట్టు పథకం కింద లక్షలాది రూపాయలు చెరువులో మట్టిని దోచుకున్నారని, గ్రామ అభివద్ధిని విస్మరించార న్నారు. ఇటుక బట్టీల ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామంలో అభివద్ధి చూసి ఓర్వ లేకే తెదేపా నాయకులు విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుం టుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుమ్మడపు రవీందర్ రాణా, వేల్పూరి మరియన్న, అభిజ్ఞదినో,ఖాజా. బ్రహ్మయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిరంతర సాధనతోనే విజయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ చిల్డ్రన్ స్కూల్స్ అండ్ టుటోరియల్స్ అసోసియేషన్ ఒబిహెచ్ఎ డివిజన్‌లోని పాఠశాలలకు చెందిన 450 మంది 10వ తరగతి విద్యార్థులకు కాకరపర్తి భావన్నారాయణ కళాశాల ఆడిటోరియంలో మోటివేషన్ క్లాసులు ప్రముఖ ట్రైనర్ డా ప్రత్యూష సుబ్బారావు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఒబిహెచ్ఎ డివిజన్ ప్రెసిడెంట్ లయన్ డా. రాజు డేవిడ్ దొంతులూరి మాట్లాడుతూ ఈ ప్రపంచంలో అన్నిటి కంటే శక్తివంతమైన సాధనం విద్య మాత్రమే అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన లయన్ దేవినేని కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రముఖ సైకాలజిస్ట్ డా. ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ విజయం సాధించాలంటే లక్ష్యం ఉండాలని, ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలని అన్నారు. నిరంతర సాధన ద్వారా కచ్చితంగా అద్భుతాలు చేయగలమని, కఠోర శ్రమ విజయానికి సోపానమని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న గవర్నింగ్ బాడీ కన్వీనర్ గోన సాంబశివరావు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బి.కె. శిరీష కుమారి , కోశాధికారి ఎస్‌కె. ఖాదర్ బాషా , పలు పాఠశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జడ్జి

ప్రజాశక్తి-మైలవరం : బాలబాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మైలవరం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి షీరీన్ అన్నారు. జాతీయ లీగల్ సర్వీస్ అథారిటీ పిలుపుమేరకు మైలవరం మండలం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్.ఎస్. కె.ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు ప్రభుత్వం ఫీజు లేకుండా నిర్బంధ విద్యా విధానం అమలు చేస్తుందని, దాని ఉపయోగించుకోవాలన్నారు. బాల్యవివాహాలు, పొక్సో కేసుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బుద్ధారం వెంకటరావు,శ్రీనివాసరావు, గొల్లపూడి మోహన్ రావు, పాఠశాలప్రధానోపాధ్యాయులు జాన్ లాజరస్, విద్యార్థిని,విద్యార్థులు, పాల్గొన్నారు..

విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని శ్రీ విద్యా పబ్లిక్ స్కూల్ 14 వ వార్షికోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని, క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మరియు గత సంవత్సరం నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సంద ర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని, తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా చదువుల్లో రాణించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, టీవీలు -సెల్ ఫోన్లపై ఆసక్తి తగ్గించుకొని, పుస్తకాలు- క్రీడలపై దష్టి సారించాలన్నారు. ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, కేడిసిసిబి డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, ఏసిపి నాగేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలేటి సతీష్, పాఠశాల చైర్మన్ కందుల మల్లిఖార్జునరావు, గౌరవ అధ్యక్షులు డా.కె.అప్పారావు, ప్రిన్సిపాల్ జోష్న, ఏవో రాము, తదితరులు పాల్గొన్నారు .

చంద్రబాబు పాలనలో అభివృద్ధి శూన్యం : వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ + తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు పాలనా హయాంలో అభివృద్ధి శూన్యమని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. శనివారం స్థానిక 52వ డివిజన్‌లోని 115వ సచివాలయం పరిధిలో పర్యటించిన వెలంపల్లి మాట్లాడుతూ అమరావతిలో ధనికులు మాత్రమే వుండాలనే లక్ష్యంతో పేదల సొంత ఇంటి కలను అడ్డుకున్న వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. ప్రజలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. రాష్ట్రంలో అశాంతి సృష్టించాడనికి చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. పోలీస్ వ్యవస్థను దర్భాషలాడిన అచ్చంనాయుడుపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అచ్చం నాయుడు ఒక అంబోతు అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 52వ డివిజన్ వైకాపా ఇంచార్జీ తంగెళ్ళ రాము, శ్రీనన్నదళం అధ్యక్షులు పోతిన వరప్రకాష్ పాల్గొన్నారు.

వాడీవేడిగా తిరువూరు కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి -తిరువూరు

జిల్లా పరిషత్ రోడ్డుకు నగర పంచా యతీ నిధులు కేటాయింపుపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదన లు చోటుచేసుకోవటంతో చైర్ పర్సన్ గత్తం కస్తూరి బాయి అధ్యక్షతన శనివారం జరిగిన కౌన్సిల్ అత్యావసర సమా వేశం వాడివేడిగా జరిగింది. బస్టాండ్ నుండి సూర్య రెస్టారెంట్ జాతీయ రహ దారి వరకు గల పంచాయతీ రాజ్ శాఖకు చెందిన తారు రోడ్డు పెద్దపెద్ద గోతులతో ఉంది. అయితే ఈరోడ్డు మరమ్మతులు చేపట్టేందుకు సాధారణ నిధులు రూ.92,637 కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదం కొరకు ఏజండాలోకి తీసుకొచ్చారు. దీనిపై ప్రతిపక్ష టిడిపి సభ్యుడు హుస్సేన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ పంచాయతీ రాజ్ రోడ్డుకు నగర పంచాయతీ నిధులు ఎలా కేటాయిస్తారని, ఎమ్మెల్యే జడ్పి నిధులు గానీ, సొం త నిధులు గానీ మంజూరు చేయించ వచ్చు కదా, ఈరోడ్డు కంటే ముఖ్యమైన కోతులు, కుక్కలు, పందుల సమస్య లున్నాయని, వాటి నియంత్రణకు చర్య లు ఏవని ప్రశ్నించారు. దీనిపై అధికార పార్టీ సభ్యుడు పామర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డుపై గోతులు వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నా యని, జడ్పి నిధులు వచ్చేందుకు ఆల స్యం అవుతుందని ఎమ్మెల్యే మరమ్మ తులు చేయమని చెప్పారని, ప్రజల ప్రాణాలను దష్టిలో పెట్టుకుని సాధార ణ నిధులతో మరమ్మతులు చేస్తున్నా మని, కోతుల బెడద తగ్గిందని, కుక్క లు, పందుల నివారణకు కూడా చర్య లు తీసుకుంటామని తెలిపారు. ఈక్రమంలో ఇరువర్గాల సభ్యులు కొద్దిసేపు వాదోప వాదనలు చేసుకున్నారు. చివరకు ఎజెండాలోని ఐదు అంశాలను సభ్యులు ఆమోదించటంతో సమావేశం ముగిసింది. ఈకార్యక్రమంలో కమీషనర్ బాలకష్ణ, మేనేజర్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

దొంగలను గుర్తించేందుకు ఐదు బృందాలు : డిసిపి

ప్రజాశక్తి-గన్నవరం

బాపులపాడు మండలం శేరీనరస్సన్నపాలెం పంచాయతీ పరిధిలోని ముందడుగు కాలనీలో నేషనల్ హైవే పక్కన గల పాముర్రు శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్ తల్లిదండ్రులు నివాసం ఉంటున్న ఇంట్లో ఈనెల 26న రాత్రి కొందరు గుర్తు తెలియని దొంగలు చోరీచేశారని డీసీపీ విజయపాల్ తెలిపారు. గతంలో వారు నివాసం ఉన్న ఇంట్లో చోరీ జరిగిందన్నారు. ఇంటి బెడ్ రూమ్ విండో ఏసి స్థానంలో అమర్చిన చెక్కను దొంగలు తొలగించి లోనికి సులభంగా ప్రవేశించి సుమారు 2 కాసుల బంగారు వస్తువులు, రూ.10 వేలు నగదును దొంగిలించారన్నారు. గత కొంత కాలంగా శాసన సభ్యుల తల్లితండ్రులు ఆ ఇంట్లో నివాసం ఉండటం లేదన్నారు. ఇదే అదునుగా భావించిన దొంగలు చోరీ చేశారన్నారు. దొంగలను పట్టుకునేందుకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పి.జాషువా ఐదు ప్రత్యేక బందాలను ఏర్పాటుచేశారన్నారు. నిందితుల ఆచూకీ కోసం బృందాలు కృషిచేస్తున్నారని వివరించారు.

బందరులో భారీ చోరీ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక రాజుపేటలో శుక్రవారం భారీ చోరీ జరిగింది. తాళాలు వేసి ఉన్న ఇంట్లోకి గుర్తుతెలియని దుండగులు చొరబడి చోరీ చేశారు. బాధిత కుటుంబం మూడు రోజుల క్రితం తిరువూరులో బంధువుల ఇంట గృహప్రవేశానికి వెళ్లినట్లుగా సమాచారం. శనివారం ఇంటికి చేరుకుని తాళాలు పగలగొట్టి ఉండటంతో పోలీసులకు

సమాచారం అందించారు. హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకున్న బందరు డిఎస్పీ మాసుం భాష, ఇనకుదురుపేట సిఐ ఉమామహేశ్వరరావు, సిసిఎస్ పోలీసులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ తాళాలు వేసి ఉండడాన్ని గమనించి దుండగులు చోరికి పాల్పడి ఉంటారని తెలిపారు. 100 కాసుల బంగారం, సుమారు రూ. లక్ష నగదును దుండగులు దొంగలించినట్లు బాధితుడైన రైస్ మిల్ యజమాని పద్మనాభుని నాగేశ్వరరావు తెలిపారన్నారు. క్లూస్ టీం ద్వారా అన్ని ఆధారాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాచారం సేకరిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. అవకాశంగా ఉన్న ఇళ్ళు, ఇంట్లో ఎవరూ లేని ఇళ్లను టార్గెట్ చేసుకుని దుండగులు చోరీలు చేస్తుంటారన్నారు. ఊళ్ళు వెళ్ళే వారు ముందుగానే సంబంధిత పోలీసు స్టేషనులో సమాచారం అందించాలని కోరారు. దాంతో ఇంటి పరిధిలో లోకల్ బీట్ కవర్ చేస్తారన్నారు.

8న హాజరు కావాలని సహ చట్టం కమిషన్ ఆదేశం

ఉయ్యూరు : కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయ ప్రధాన పరిపాలనాధికారి, పౌరసమాచార అధికారిణి స.హ.చట్టం అర్జీలకు సరిగా సమాచారం ఇవ్వనందున రాష్ట్ర సమాచార కమిషనర్ ఐలాపురం రాజా హెచ్చరిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. స.హ. చట్టం కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ కోరిన సమాచారాన్ని సకాలంలో ఇవ్వనందున ఈ కేసును విచారించిన రాష్ట్ర సమాచార కమిషనర్ ఐలాపురం రాజా జాగ్రత్త స.హ.చట్టం అర్జీలను పరిశీలించి, సమాచారం ఇవ్వాల్సిందిగా ఉత్తర్వులు జారీచేస్తూ స్వయంగా హాజరు కావాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని కోర్టులలో సమాచార చట్టం సరిగా అమలుకాని విషయాన్ని గమనించిన రాష్ట్ర సమాచార కమిషనర్ ఈ ఉత్తర్వులను జారీచేశారు.

యువకుడు మృతి

చల్లపల్లి : మండల పరిధిలోని చెందిన వెలివోలుకు పెనుముచ్చు బాబూరావు (56) గుండెపోటుతో శనివారం ఉదయం ఆకస్మిక మృతి చెందారు. అరటి ఆకులు తీసుకొచ్చేందుకు రావిలంక వెళ్లి తిరిగివస్తూ ఉండగా కృష్ణానది మధ్యలో గుండెపోటు రావడంతో మరణించారు. ఇసుక దిబ్బల్లో ఇస్తరాకుల కట్టపై పై పడి ఉన్న మృతదేహాన్ని గుర్తించిన రావిలంక వాసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

అడ్డగోలుగా గ్రావెల్ తవ్వకాలు

పట్టించుకోని మైనింగ్ అధికారులు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం ముస్తాబాద, పురుషోత్తపట్నం, కొండపావులూరు గ్రామాల పరిధిలోని కొండల్లో అక్రమ క్వారీ తవ్వకాలకు అడ్డే లేకుండా పోతోంది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొంతమంది బడాబాబులు పాలిట క్వారీ లబ్ధిను కాసుల వర్షం కురిపిస్తోంది. ప్రభుత్వ అధికారుల అండదండలతో ఈ అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా జరిగిపోతున్నాయని స్థానిక రైతులు చెబుతున్నారు. ముస్తాబాద చెరువుకు వెళ్లే రోడ్డుకు మలుపులో గత కొద్దిరోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా గ్రావెల్ అక్రమ తవ్వకాలు నిరాటంకంగా జరిగిపోతున్నాయి. రాత్రి వేళల్లో పొక్లెయిన్ పెట్టి గ్రావెల్ తవ్వేస్తున్నారు. పగటిపూట యంత్రాన్ని తీసుకెళ్లి పక్కనే ఉన్న పొలాల్లో పెట్టేస్తున్నారు. ఈ తవ్వకాలకు అనుమతులు లేవని మైనింగ్ అధికారులు చెబుతున్నా గాని లబ్ధిన్ యథేచ్ఛగా తరలిపోతుంటే చర్యలు తీసుకునే నాథుడే కరువయ్యాడు అదేమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మళ్లీ దొంగలను సమర్థిస్తూ వారిని వెనకేసుకురావడం కొసు మెరుపు. అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారని అందుకే లబ్ధిన్ తరలిస్తున్నారని చెప్పడం ఆశ్చర్యాన్ని గురి చేస్తోందని చుట్టుపక్కల ఉన్న రైతులు అంటున్నారు. శాఖాపరమైన అనుమతులు మంజూరు కాకుండానే దరఖాస్తు చేసుకోగానే కొండపై యంత్రాలు పెట్టి గ్రావెల్‌ను తరలించుకోవచ్చని చెప్పడం విడ్డూరంగా ఉంది. కోట్లాది విలువైన ఎర్ర బంగారం ఇప్పటికే ఆక్రమార్కుల పాలైన విషయం అందరికీ తెలిసిందే. అయినా ప్రభుత్వం చూసీ చూడనట్లుగా వదిలివేయటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత శాఖ అధికారి కూడా పర్యవేక్షణ లేకుండా పోయింది. అక్రమార్కులకు మట్టిని అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారని వాదన ఉంది. గ్రావెల్ దొంగలకు ప్రభుత్వమే దారులు తెరిచినట్లుగా ఈ వ్యవహారం ఉందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. చుట్టుపక్కల ప్రాంతంలో గత రెండు నెలలుగా ఈ క్వారీ తవ్వకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఇళ్ల నిర్మాణాలకు అనే పేరుతో దర్జాగా ప్రైవేటు స్థలాలకు లబ్ధిసును తరలించకపోయి దండిగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తవ్వకందారులు గ్రామాల పరిధిలోని రెవెన్యూ అధికారులను మేనేజ్ చేసుకుంటున్నారని విమర్శ ఉంది. నెలవారీగా వారికి మామూళ్లు ఇచ్చి దర్జాగా కొండలు కొట్టేస్తున్నారు. ఈ విషయమై గ్రామ రెవిన్యూ అధికారి సృజన్ని అడగ్గా విజయవాడకు చెందిన కిరణ్ వంశీ అనే గుత్తేదారులు అనుమతి తీసుకున్నట్లుగా చెప్పారు. గోరంత అనుమతి తీసుకుని కొండ మొత్తం తవ్వేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శ ఉంది.ముస్తాబాద గ్రామంలోని అధికారి, మండల స్థాయి అధికారులను గుప్పెట్లో పెట్టుకుని అక్రమాలను ప్రోత్సహిస్తున్నాదనే వాదన ఉంది. ఇప్పటికైనా ఈ గ్రావెల్ దొంగలపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. ఈ అక్రమ తవ్వకాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడానికి చుట్టుపక్కల గ్రామాల సర్పంచులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

మార్కెట్లోకి 30 లక్షల టన్నుల గోధుమలు, బియ్యం

ఎఫ్‌సిఐ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి

ప్రజాశక్తి-విజయవాడ

ఆహార ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ ధోరణిని తనిఖీ చేయడానికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (డొమెస్టిక్) కింద 30 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు, బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో విడుదల చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్‌లోని ఎఫ్‌సిఐ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి తెలిపారు. రాష్ట్ర పిండి మిల్లుల సంఘం, ఇతర పిండి మిల్లర్ల ప్రతినిధులు, ప్రయివేటు వ్యాపారులు, బల్క్ కొనుగోలు దారులు, గోధుమ ఉత్పత్తుల తయారీదారులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఒఎంఎస్ఎస్ (డి) కింద టెండర్ ద్వారా గోధుమ, బియ్యం అమ్మకానికి సంబంధించిన విధానం గురించి చర్చించారు. నామినేటెడ్ ఎఫ్‌సిఐ డిపోల నుంచి ఒక్కొక్క డిపోకు ఒక్కొక్కరి చొప్పున 1 ఎంటి నుంచి 9 ఎంటి వరకు చిన్న (ప్రైవేటు) వ్యాపారులకు గోధుమలను విక్రయించడానికి రిటైల్ స్కీమ్‌లో సదుపాయం కల్పించబడిందని జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి వివరించారు. ఎఫ్‌సిఐ, ఎపి రీజనల్ కార్యాలయం, విశాఖపట్నం, పోర్ట్ బ్లెయిర్ నుంచి వరుసగా 1380 ఎంటి, 1100 ఎంటి గోధుమలను ఈ– వేలం ద్వారా అందించారన్నారు. ఇంకా రోలర్‌ఫ్లోర్ మిల్స్ అభ్యర్థన మేరకు విశాఖపట్నం, రాజమండ్రి, సామర్లకోట, హనుమాన్ జంక్షన్ డిపోలకు 8 గోధుమ చేరవేసే రైళ్ల ప్రణాళిక చేయబడ్డాయన జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి వివరించారు.

ఉత్తమ విద్యార్థికి ఆర్థిక సహాయం

మచిలీపట్నం రూరల్ : స్థానిక చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హైస్కూల్‌లో శనివారం శ్రీ సాయన వీరభద్రయ్య–వీర రాఘవమ్మ సేవా సమితి ద్వారా రిటైర్డ్ ఏఎస్పీ సాయన సుశీలరావు రూ.5000 విరాళాన్ని పాఠశాల ఉత్తమ విద్యార్థి సుంకర నరసింహకు అందజేశారు. ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ సాయన సుశీలరావు సేవలు చిరస్మరణీయమన్నారు. తల్లిదండ్రుల పేరు మీద సేవా సమితి ఏర్పాటు చేసి తద్వారా పేద విద్యార్థులకు సహాయంచేస్తున్నామన్నారు. సేవా సమితి అధినేత రిటైర్డ్ ఏఎస్పీ శాయన సుశీలరావు మాట్లాడుతూ సమాజం వికసించాలంటే విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి.వి.కనకదుర్గ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, తాడేపల్లి రమేష్, సుంకర అనిత, జర్నలిస్టు కె.వి.కృష్ణారావు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న బండి రామకృష్ణ

ముస్లిము సోదరుల ఊరేగింపు

గుడివాడ : ఘనంగా హజరత్ సయ్యద్ మొహనుద్దీన్ బాబా గంధోత్సవాల ఊరేగింపు శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) హాజరయ్యారు. స్థానిక 11వ వార్డులో ఎం.ఎస్.జె.సి రాష్ట్ర డైరెక్టర్ షేక్ సయ్యద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హజరత్ సయ్యద్ మొహీనుద్దీన్ బాబా గంధోత్సవాలు భారీ గంధం ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు తల్వార్‌ను మాజీ మంత్రి కొడాలి అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షులు గొర్ల శీను, నాయకులు పాలేటి చంటి, షేక్ బాజీ ,షేక్ మౌలాలి, సయ్యద్ గఫ్ఫార్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

తహశీల్దార్ కె.నవీన్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఉద్యోగులు

మోపిదేవి తహశీల్దార్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-మోపిదేవి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రశంసా పత్రాలను అందుకున్న మోపిదేవి మండల తహశీల్దార్ కె.నవీన్ కుమార్ , వీఆర్వో మూర్తిలను మోపిదేవి మండల రెవెన్యూ సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శివరామకృష్ణ, వీఆర్వోలు గోపాలకృష్ణ, శ్రీనివాస్, రమణ, సుబ్బారావు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

గృహ సారథులను ఎంపిక చేయాలి : ఇంకొల్లు

ప్రజాశక్తి-చల్లపల్లి

వైసిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పని చేసేవారిని గృహ

మాట్లాడుతుతున్న ఇంకొల్లు శేషగిరిరావు

సారథులుగా ఎంపిక చేయాలని వైసిపి చల్లపల్లి మండల ఇన్‌ఛార్జి ఇంకొల్లు శేషగిరిరావు కోరారు. చల్లపల్లి మండలం కొత్త మాజేరు గ్రామపంచాయతీలో గృహ సారథుల ఎంపిక సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో సచివాలయ కన్వీనర్ల మండల కన్వీనర్ యద్ద జగదీష్, గ్రామ ప్రముఖులు కళ్లేపల్లి లక్ష్మీనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ అరజా శివశంకర్, వైసీపీ నాయకులు తమ్ము మనోజ్, వడుగు సందులు, బెల్లపు హరిబాబు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనులు చూపాలి

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్ జంక్షన్)

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం బాపులపాడు మండల అధ్యక్షుడు కారం రవి, కార్యదర్శి అబ్దుల్ ఖాదీ అధికారులను కోరారు. శనివారం బాపులపాడు ఎంపిడిఒను కలిసి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పనులు కల్పించాలని విన్నవించారు. వారందరికీ అవసరమైన పనులు గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించాలని కోరారు. అందుకు స్పందించిన ఎంపీడీవో ప్రసాదరావు ఇప్పటికే గ్రామ సభలు నిర్వహించామనీ, పనుల అంచనాలను పిడికి పంపించామని తెలిపారు. అందరికీ పని కల్పిస్తామని ఎంపిడిఒ హామీ ఇచ్చారని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలిపారు.

ఆర్‌టిసి లైసెన్స్ కూలీ సుబ్బారావు మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి

స్థానిక పడమర వీధికి చెందిన ఆర్టీసీ లైసెన్స్ కూలీ కందుల సుబ్బారావు(70) అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం మృతి చెందారు. గత 30 సంవత్సరాలుగా ఆయన ప్రయాణికులకు సేవలు అందించారు. ఆయన మరణవార్త తెలుసుకున్న సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, కృష్ణాజిల్లా ఆటో(సీఐటీయూ అనుబంధ) యూనియన్ బస్టాండ్ పాయింట్ అధ్యక్షులు రావు దావీదు, యూనియన్ నాయకులు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నూతన వధూవరులతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

వైభవంగా ఆకుల శ్రీనివాస్ కుమార్తె వివాహం

ప్రజాశక్తి - భవానీపురం : సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస కుమార్ పుష్పలత దంపతుల కుమార్తె నందిని వివాహం విశాఖపట్నం వాస్తవ్యులు బండారు వరప్రసాద్ వేంకట శ్రీదేవి దంపతుల కుమారుడు పవన్ కుమార్‌తో అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం విజయవాడ రూరల్ మండలంలోని గుంటుపల్లి సిఎ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఈ వివాహానికి పలువురు ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. హైకోర్టు జడ్జి కృష్ణమోహన్, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్లు, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, వైసీపీ నాయకులు దేవినేని అవినాష్, పారిశ్రామిక వేత్త కోగంటి సత్యనారాయణ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనము చేసి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

థైరాయిడ్ ఉన్న వారు కంటి సమస్యలపై జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : థైరాయిడ్ ఉన్న వారు కంటి సమస్యలపై కూడా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రముఖ కంటి వైద్యులు ఎల్‌వి ప్రసాద్ ఇ ఇనిస్టిట్యూట్ వైద్యులు డాక్టర్ ఎం.కావ్య ఒక ప్రకటనలో తెలిపారు. థైరాయిడ్ కంటి రుగ్మతతో బాధపడుతున్న వారికి రాగల ఒక ఆటోఇమ్యూన్ కంటి సమస్య అన్నారు. థైరాయిడ్ సాదారణ స్థాయిలలో ఉన్న వారికి కూడా ఈసమస్య ఉండవచ్చన్నారు. ప్రదానంగా కళ్ళు పొడిబారడం, నీరు కారడం నుండి తీవ్రమైన నొప్పి, కళ్లను మూయలేకపోవడం, కంటి కదలికలలో దృష్టి సమస్యలు వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. థైరాయిడ్ సమస్య ఉన్న వారు క్రమబద్దంగా కళ్ల పరీక్షలను చేయించుకోవాలన్నారు. ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ నందు కంటి సమస్యలకు ప్రత్యేక చికిత్సను అందిస్తున్నామని తెలిపారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండల మార్పు కోరుతూ రాష్ట్ర క్యాబినెట్ చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా గ్రామానికి చెందిన వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 44వ

రోజుకు చేరాయి. ఈదీక్షా శిబిరంలో చాట్ల సునీత, బంక బుజ్జి, చాటల మరియమ్మ, అద్దంకి శాంతమ్మ తదితరులు మండల మార్పు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు చంద్రమోహన్, కోడూరు వాసిరెడ్డి, రాధాకష్ణ, ఎంపీటీసీ ప్రకాష్ రావు తదితరులు సంఘీభావం తెలియజేసి ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు.

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో

20న టెన్త్ విద్యార్థులకు మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) - యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్షను నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్. వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు తెలిపారు. మోడల్ పరీక్షకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం సాయంత్రం నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలంటే భయం పోగొట్టడానికి ప్రజ్ఞా వికాసం పేరుతో మోడల్ పరీక్షను ఫిబ్రవరి 20వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష మద్యాహ్నం 2 గంటల నుండి 3.30 గంటల వరకు జరుగుతుం దన్నారు. కృష్ణా. గుంటూరు గ్రాడ్యుయేట్ శాసన మండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు పర్యవేక్షణలో పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్ష పదవ తరగతి సిలబస్ నుండి 100 మార్కులకు ఉంటుందన్నారు. ఈపరీక్ష తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో ఉంటుందని తెలిపారు. సబ్జెక్టుల వారీగా చూస్తే లెక్కలు 20, ఎన్ఎస్ 10, పిఎస్ 10, ఇంగ్లీషు 20, తెలుగు 10, హిందీ 1-0, సోషల్ 20 మార్కులకు ఉంటుందన్నారు. పరీక్ష జంబ్లింగ్ పద్దతిలో ఓఎంఆర్ షీట్ జవాబు పత్రం ఉంటుందన్నారు. యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ ఎన్టిఆర్ జిల్లా కమిటీలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని విద్యార్థులు పరీక్షకు హాజరవ్వాల్సిందిగా కోరారు. వివరాలకు 9010 849 524 ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు పోస్టర్ ఆవిష్కరణ

కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, యుటిఎఫ్ ఎన్టిఆర్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఏ.సుందరయ్య, జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు షైనీ,కుమార స్వామి పాల్గొన్నారు.

కౌన్సిలర్‌ను పరామర్శించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ 17వ వార్డు కౌన్సిలర్ బాపట్ల సాంబయ్యను నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు శనివారం పరామర్శించారు. నందిగామ పట్టణంలోని 17 వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ సభ్యులు బాపట్ల సాంబయ్య ఇన్ఫెక్షన్ తో అనారోగ్యానికి గురయ్యారు. సాంబయ్య నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రానికి తాళాలు

- సమయపాలన పాటించని సిబ్బంది

ప్రజాశక్తి-మైలవరం : రైతుల అభ్యున్నతి కోసం ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రానికి తాళాలు పడ్డాయి. ఆ తాళాలను చూచి సమాచారం కోసం వచ్చిన రైతులు వెను తిరుగుతున్నారు. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో శనివారం చోటు చేసుకుంది. మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో రైతులకు కావాల్సిన సమాచారాన్ని వ్యవసాయ అధికారులు తెలియజేస్తూ ఉంటారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ, రైతు భరోసా కేంద్ర ఉద్యోగస్తులు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని చెబుతున్నా కొంతమంది అధికారులు వాటిని బేఖాతార్ చేస్తూ, ఇష్టానురీతిగా వ్యవహరిస్తున్నారు. ఎప్పుడు కార్యాలయం తెరిచి ఉంటుందో, అధికారులు ఎప్పుడు వస్తారో, ఏ సమయంలో ఉంటారో,తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. రైతు భరోసా కేంద్రానికి తాళం వేసి ఉండటంపై ఏ.వో.సంధ్యారాణిని వివరణ కోరగా 3:15 నిమిషాలకు పర్మిషన్ తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు.కానీ కొంతమంది రైతులు, ప్రజా సంఘాల నాయకులు 2:45 నిముషాలకి వెళ్ళగా తాళాల వేసి ఉండడం గమనార్హం.

తాళం వేసి ఉన్న రైతు భరోసా కేంద్రం

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణంపై సమీక్ష

ప్రజాశక్తి-నందిగామ : నందిగామలో జగన్న ఇళ్ళ నిర్మాణాలపై నందిగామ నియోజక వర్గ స్థాయిలో నందిగామ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ రవీంద్రరావు తో కలిసి నాలుగు మండలాల అధికారులతో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని, ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కోరారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా లబ్ధి పొందకుండా ఉండకూడదని, సాంకేతికపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని వారికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, ఎమ్మార్వో లు నరసింహారావు, రాజకుమారి, సుశీల దేవి, ఎంపీడీవో లు శిల్పా, అరుంధతి దేవి, శ్రీనివాసరావు పాల్గొన్నారు .

కియా కార్లకు అరుదైన గుర్తింపు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కియాకు ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్ 2023గా గౌరవం దక్కిందని కియా సంస్థ రీజనల్ ప్రతినిధి రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోనే అతి వేగంగా పెరుగుతున్న కారు తయారీదారులలో కియా ఒకటిగా నిలిచిందని తెలిపారు. కియా ఈవీ6 గ్రీన్ కారు అవార్డును 2023 సంవత్సరానికి గెలుచుకుందన్నారు. దీనితో ఒకే ఏడాదిలో రెండు అవార్డులను కియా సొంతం చేసుకుందన్నారు. దీనితో రానున్న కాలంలో మరింత స్థాయిలో వినియోగదారుల ఆదరణ పొందేందుకు నూతన ఆవిష్కరణలు చేయనున్నట్లు తెలిపారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వంశీ

'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : గ్రామ పంచాయతీల్లో గల ప్రతి సచివాలయ పరిధిలో అభివద్ధి పనులను చేపట్టేందుకు రూ.20 లక్షలు నిధులు రానున్నాయని గన్నవరం శాసనసభ్యులు డాక్టర్. వల్లభనేని వంశీమోహన్ అన్నారు. ఆయా నిధులు కు అంచనాలు రూపొందించాలని అధికారులు కు సూచించారు. నిడమానూరు లో శనివారం గడప గడప కు వెళ్లి ప్రజా సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అర్హత ప్రామాణికంగా అన్ని రకాల సంక్షేమ పథకాలు మంజూరు కు తన వంతు కషి చేయగలనని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శీలం రంగారావు, ఎంపిపి. ప్రసన్న కుమారి, జడ్పిటిసి సువర్ణరాజు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ గ్రాండ్ ఫెస్ట్ క్రాఫ్ట్‌బజార్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : పూర్తి సేవా గుణంతో నడిచే ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ దేశంలోని 17 సర్కిల్స్ లో తమ సేవలను అందిస్తుందని ఎస్బిఐ లేడీస్ క్లబ్ అధ్యక్షులు మంజు శర్మ తెలిపారు. మహాత్మా గాంధీ రోడ్ లోని శేష సాయికళ్యాణ మండపంలో శనివారం ఎస్బిఐ గ్రాండ్ ఫెస్ట్ 2023 క్రాఫ్ట్ బజార్‌ను స్టేట్ బ్యాంక్ సిజిఎం నవీన్ చంద్రజా ఆయన సతీమణి మంజు శర్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజు శర్మ మాట్లాడుతూ అమరావతి సర్కిల్ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి ఏర్పాటుచేసిన స్టాల్స్ తో నిర్వహించిన వ్యాపారంతో వచ్చిన లాభంలో వివిధ సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో అనాధ శరణాలయాలకు వద్ధాశ్రమాలకు సహకారం అందించడంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కోవిడ్ పాండమిక్ సమయంలో కూడా క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసరాలు మందులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ సిజిఎం నవీన్ చంద్రజా, డిజిఎం కె. రంగరాజన్, జిఎంలు కష్ణ శర్మ ,ఓంనారాయణ శర్మ, ఖద్రీ గుండురావు, ఆశా శర్మ, కోమలి, అరుణ రావు, ఇతర బ్యాంక్ అధికారులు, ఉద్యోగులు సిబ్బంది, పాల్గొన్నారు.

పామర్తి కళామతల్లికి చేసిన సేవలు అజరామరం

మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ పట్టణంలో పామర్తి సుబ్బారావు కళామతల్లికి చేసిన సేవలు అజరామరం అని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. శనివారం స్థానిక

కళాకారులను సత్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్

కైకాల సత్యనారాయణ పురపాలక కళా మందిరంలోని పామర్తి సుబ్బారావు 19వ వర్ధంతిని మాట్టా యుగంధర్, మాట్టా రాజాల అధ్వర్యంలో ఝాన్సీ సేవా అవార్డులను కృష్ణమూర్తి, అబ్దుల్ సుకూర్, వంశీ, ప్రభాకర్ పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ మాట్లాడుతూ పామర్తి సుబ్బారావు చేసిన సేవలను గుర్తు పెట్టుకుని కళా రంగాన్ని పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. అవార్డు గ్రహీతలు జి.అంజనేయులు, మన్నేం శ్రీనివాసరావు, దారపురెడ్డి శివకృష్ణలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బందారు రాధాకృష్ణ, బవిరి శంకరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

31న ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని గత 8 సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశత్వ పోకడలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న నందిగామలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 12 గంటలపాటు దిగ్బంధం చేసే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31 ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశ సన్నాహక సభను ఏర్పాటుచేశామని ఉమ్మడి కృష్ణాజిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ సమన్వయకర్త మందా వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం మచిలీపట్నంలోని 31వ డివిజన్ శారదానగర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎంఎస్‌పి కన్వీనర్ కొల్లూరి బసవ, మచిలీపట్నం నియోజకవర్గం కన్వీనర్ బిడెల్లి మరియకుమార్, కొక్కిలిగడ్డ చిట్టిబాబు, జునపూడి పృథ్వీ, కడిమి రాజా, చట్రగడ్డ మనోజ్ కుమార్, మాచవరపు సుబ్బు, కొక్కిలిగడ్డ భూషణ్‌రావు, కొక్కిలిగడ్డ ఇస్మాయిల్, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడివాడ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని చిత్రం గ్రామంలో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పేదలకు దుప్పట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జంగం మోహనరావు, కొడాలి రామరాజు, పొట్లూరి రవికుమార్, చంద్రాల చిట్టిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీచేస్తున్న టిడిపి నాయకులు

సింధు స్నానాలకు అనుమతి లేదట !

తూతూమంత్రంగా అధికారుల సమావేశం

ప్రజాశక్తి-కోడూరు

సహ్యాద్రి పర్వతశ్రేణుల్లో ఉద్భవించిన కృష్ణానది వేలాది కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ సముద్రంలో కలిసే పవిత్ర హంసలదీవి క్షేత్రం అంటే కోడూరు మండల అధికారులకు చులకనగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏడాదికి ఒకసారి మాఘ పౌర్ణమినాడు జరిగే సింధు స్నానాలకు కూడా అధికారులు పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు చేయలేక సాగర సంగమం వద్ద మాఘ పౌర్ణమి స్నానాలకు అనుమతి నిరాకరించటంపై యాత్రికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఫిబ్రవరి 5వ తేదీన హంసలదీవి సాగరతీరంలో నిర్వహించే సింధు స్నానాలకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించేందుకు శనివారం అధికార యంత్రాంగం హడావిడిగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో సింధు స్నానాలకు కనీసం ప్రాధాన్యత లేనివిధంగా అధికారులు వ్యవహరించిన తీరు ప్రస్తుతం విమర్శలకు దారితీస్తోంది. గతంలో 15 రోజులు ముందు సమావేశం ఏర్పాటు చేసి సింధు స్నానాలకు సంబంధించిన విధి విధానాలను చర్చించే అధికారులు, ప్రస్తుతం సింధు స్నానాల నిర్వహణకు పట్టుమని వారం రోజులు కూడా సమయం లేకపోగా, హడావడి నిర్ణయాలతో సమావేశాన్ని మమ అనిపించటంపై పర్యాటకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సమావేశంలో అవసరమైన విషయాలు చర్చించకపోగా, భద్రత చర్యల పేరుతో సాగర సంగమం వద్ద సింధు స్నానాలకు అనుమతి నిరాకరించటం ఎంతవరకు సమంజసమని యాత్రికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం సాగర సంగమం వద్ద ఇదే తరహాలో సింధు స్నానాలను రద్దు చేయడం పరిపాటిగా మారిపోయిందని వాపోతున్నారు. సాగర సంగమం వద్ద పరిస్థితులు బాగోకపోయినప్పటికీ గతంలో జల్లు స్నానాలు ఏర్పాటు చేసిన అధికారులు ప్రస్తుతం ఆ విధంగా చర్యలు చేపట్టకుండా ఏకంగా సాగర సంగమం వద్దకు పర్యాటకు నిషేధించటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

హంసలదీవి సర్పంచ్‌కు అవమానం

సమావేశానికి హాజరైన హంసలదీవి సర్పంచిని వేదికపైకి పిలవకుండా అధికారులు అవమానించారు. ఈ విషయం సోషల్‌మీడియాలో హల్‌చల్ అయ్యింది. ఇది తెలుసుకున్న అధికారులు హుటాహుటీన సర్పంచిని వేదిక పైకి పిలిచి తమ తప్పేమీ లేదంటూ కప్పు పుచ్చుకునే ప్రయత్నం చేయటం గమనార్హం. సమావేశానికి హాజరైన మీడియా ప్రతినిధులు కూడా కనీసం అధికారులు కుర్చీలు ఏర్పాటు చేయలేదు. "ఇదంతా మామూలే' అంటూ ఓ మండల స్థాయి అధికారి సమావేశంలో మాట్లాడటంపై మీడియా ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు.

ఉత్సాహంగా జయ రామ విజ్ఞాన స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు)

ఉంగుటూరు జయరామ విజ్ఞాన విహార్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సభకు

బివిఎస్ట్ సాయి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకట బాలవర్ధనరావు, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు సావిత్రి వార్షిక నివేదిక సమర్పించారు. అనంతరం విద్యా సంవత్సరంలో వివిధ అంశాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువులోనే కాకుండా అన్నిరంగాల్లో నైపుణ్యం సాధించాలని సిఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు సూచించారు. లింగం సుధాకర్ రెడ్డి మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామ ప్రముఖులు గంగా చెంచయ్య చౌదరి, గంగా లక్ష్మి, జి.సుబ్బారెడ్డి, పాఠశాల యాజమాన్యం తరఫున ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి, సహా ప్రధానోపాధ్యాయులు గుండె నాగేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

పెదపారుపూడి ఎంపిడిఒ టి.సీతామహాలక్ష్మి

ప్రజాశక్తి-పెదపారుపూడి

నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్నకాలనీల్లో ఇళ్ల

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ

నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పెదపారుపూడి ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి వెల్లడించారు. మండలంలోని గృహ నిర్మాణ పురోగతి పెంచేందుకు లబ్ధిదారులతో దోనెపాడు గ్రామ శివారు తమ్మలంపాడులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులు త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం నుంచి నిధులు మంజూరవుతాయన్నారు. లబ్ధిదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాగర్‌రాణి, వైసీపీ నాయకుడు దాసు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వేగంగా జగనన్న గృహ నిర్మాణాలు

పమిడిముక్కల హౌసింగ్ ఎఇ పత్తిపాటి బిక్షం

ప్రజాశక్తి-పమిడిముక్కల

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్-జగనన్నకాలనీల్లో గృహ నిర్మాణాలు మండలంలోని పలు గ్రామాల్లో వేగంగా జరుగుతున్నాయని పమిడిముక్కల మండల హౌసింగ్ ఎఇ పత్తిపాటి బిక్షం చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వం గృహనిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, హౌసింగ్ ఇన్చార్జి పీడి జి.వి.సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఇళ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మద్రివాడ గ్రామంలో 50, మంటాడ గ్రామంలో 30 ఇళ్లు, గురజాడ ఎస్టీ కాలనీలో బేస్ మట్టానికి ఇళ్ల నిర్మాణాలు జరిగాయని చెప్పారు. జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు రాష్ట్రప్రభుత్వం ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తోందన్నారు. పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుధ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధా ప్రవీణ్, మండల తహశీల్దార్ రాజ్యలక్ష్మి సహాయ సహకారాలతో గృహ నిర్మాణాలు పూర్తి చేయించటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు,అధికారుల సహకారంతో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు.

వండర్ కిడ్ ఆఫ్ శ్రీచైతన్యగా యశస్వి

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్ జంక్షన్)

చదువులోనే కాకుండా చిత్రలేఖనంలో కూడా ప్రతిభ కనబరిచి సరస్వతీ పుత్రిక అనిపించుకున్నది చిన్నారి యశస్వి. ఈ బాలిక గీసిన ఏ చిత్రానైనా ఆకర్షితులు కావాల్సిందే. ఆమె హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. యశస్వి కరోనా సమయంతో తన సమయాన్ని వథా చేయకుండా ఆన్లైన్ విద్యను ఎంచుకుంది. ఆమె ఆసక్తిని గమనించిన

యశస్విని అభినందిస్తున్న ప్రముఖులు

తల్లిదండ్రులు మరింతగా ప్రోత్సహించారు. ఆన్‌లైన్లోనే చిత్రలేఖనం, కూచిపూడి, అన్నమాచార్య కీర్తనలు, వేదిక్ మ్యాథ్స్, ఆన్లైన్ రూబిక్ క్యూబ్, చదరంగం నేర్చుకుంది. ఇంటినే బడిగా మార్చుకుంది. కృషితో దేనినైనా సాధించొచ్చునని నిరూపించింది. 28 రూబిక్‌క్యూబ్‌లను యశస్వి పరిష్కరించగలదు. ఇలా ఎన్నో విభాగాల్లో తన ప్రతిభను కనబరిచి ఎన్నో మెడల్స్, మరెన్నో షీల్డ్స్, సర్టిఫికెట్స్‌ను గెలుచుకుంది. తమ పాఠశాలలో చదువుతూ ఎంతో ప్రతిభను కనబరుస్తున్న యశస్విని అభినందిస్తూ శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రముఖ అడ్వకేటర్ జాన్ మూడీ ఆహ్వానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రాజేష్, విద్యార్థినిని అభినందించారు. జాన్ మూడీ చేతుల మీదుగా 'వండర్ కిడ్ ఆఫ్ శ్రీ చైతన్య ట్రోఫీ, మెడల్‌ను యశస్వి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ చిట్టిబాబు, సి- బ్యాచ్ ఇన్‌ఛార్జి మురళీకృష్ణ, ఎఒ రమణ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సవిత మహర్షి స్వామి జయంతి వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ

సవితా మహర్షి స్వామి జయంతి వేడుకలను సవితా సమాజ నాయీ బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి కోటి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీనివాస సెంటర్‌లోని నాయీ బ్రాహ్మణ సవితి సమాజం కార్యాలయంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సాయి నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు విక్కుర్తి పోతురాజు, సెక్రటరీ దుర్గారావు, సభ్యులు గుండిమేడ రాఘవేంద్రరావు, పానేశ్వరరావు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి అమరావతి బాలోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అమరావతి బాలోత్సవం 5వ పిల్లల పండుగ ఆదివారం నుండి ప్రారంభమవుతుంది. ఈనెల 31వ తేదీ వరకూ కొనసాగుతుంది. మూడు రోజులపాటు ప్రతిరోజూ ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడ వన్‌టౌన్‌లోని పిఎస్‌సిఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతాయి. ఆదివారం ఉదయం 9 గంటలకు జరిగే ప్రారంభోత్సవ సభలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకట రమణ, పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, ప్రముఖులు డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు, పుట్టగుంట సతీష్ కుమార్, మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు, కొత్తమాసు వెంకటేశ్వరరావు పాల్గొంటారు. అలాగే కెబిఎన్ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటలకు "విద్యార్థులు - సాంస్కృతిక వికాసం' అన్న అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంగల నారాయణరావు అధ్యక్షతన జరిగే సదస్సులో చొక్కాపు వెంకట రమణ మాట్లాడతారు. మధ్యాహ్నం 3 గంటలకు "విద్యార్థులు - నేటి విద్యా వ్యవస్థ' అన్న అంశంపై ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడతారు. 30వ తేదీన "విద్యార్థులు - శాస్త్రీయ ఆలోచన' అంశంపై జెవివి నాయకులు డాక్టర్ చల్లా రవికుమార్ మాట్లాడతారు. ఈనెల 31 మధ్యాహ్నం 3 గంటలకు 'విద్యార్థులు - సైన్స్' అంశంపై డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ మాట్లాడతారు. అనంతరం 31వ తేదీ మధ్యాహ్నం జరిగే ముగింపు సభలో మాజీ మంత్రి, పశ్చిమ ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, డిఇఒ సివి.రేణుక, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ప్రముఖులు కె.రంగరాజన్, ఎస్ఎస్ఆర్ జగన్నాథరావు, తూనుగుంట్ల శ్రీనివాసరావు, డాక్టర్ జె.లక్ష్మీనారాయణ పాల్గొంటారు.

నేడే చోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం

పెనమలూరు : గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, లయన్ రావి సురేష్ బాబు ఆధ్వర్యంలో చోడవరం ఎంపిపి స్కూల్ ఆవరణలో ఆదివారం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుందని నిర్వాహకులు రావి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో నరాలు, గుండె, స్త్రీలు, షుగర్ సమస్యలపై ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామని తెలిపారు.

ఎంపి బాలశౌరి పిఎపై ఎంఎల్ఎ సింహాద్రి అనుచరుల దాడి

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంలో ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో వీరిద్దరి మధ్య స్పర్ధలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలోనే టిడిపి నేతలకు సహకరిస్తున్నావంటూ శివను నరసింహారావు నిలదీశారు. ఇద్ద మధ్యా మాటల యుద్ధం సాగింది. ఎంఎల్ఎ కుమారుడు వికాస్ వేదికపైకి వెళ్లి తండ్రికి విషయాన్ని తెలియజేశారు. సభ అనంతరం ఎంపి, నాబార్డు చైర్మన్, శివ తిరుగు ప్రయాణానికి కారు వద్దకు వెళుతుండగా, ఎంఎల్ఎ సింహాద్రి, ఆయన కుమారుడు వికాస్, మేనల్లుడు రేపల్లి దామోదర్, ఎంఎల్ఎ అనుచరులు శివపై దాడికి చేశారు. చెప్పులతో కొట్టారు. సంక్రాంతి పండుగ సమయంలో కోడి పందేలు నిర్వహిస్తూ పట్టుబడిన టిడిపి నేత విడుదలకు శివ పోలీసులకు సిఫార్సు చేశాడని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఎంఎల్ఎను ఓడించడానికి కంకణం కట్టుకుని పనిచేసిన వ్యక్తిని స్టేషన్ నుంచి విడుదల చేయాలని ఎంపి అనుచరుడు ఎలా సిఫార్సు చేస్తారంటూ ఆగ్రహంతో దాడికి పాల్పడినట్లు తెలిసింది.

సృజనాత్మకతను ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి)

అభినందనీయమన్నారు.

వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు

అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు జానపద నత్యాలు, కోలాటం, చిత్రలేఖనం, వ్యాసరచన, కథారచన, మట్టితో బొమ్మల తయారీ, వ్యక్తిత్వం, పద్య భావం, తెలుగులో మాట్లాడడం, కథలు చెప్పటం, దేశభక్తి గీతాలు వంటి క్లాసికల్ డాన్స్ వంటి అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పిల్లల పండుగ కార్యక్రమంలో బాలోఉత్సవం ప్రధాన కార్యదర్శి కొలుసు విశ్వమోహనం, అధ్యక్షులు కాగితా గోపాలకష్ణ, చిన్నబాబు ఉపాధ్యక్షులు పి.నాగమల్లేశ్వరరావు, శ్యామలాదేవి, పరుచూరి శ్రీనివాసరావు, శ్రీ శ్రీనివాస విద్యాసంస్థలు డైరెక్టర్ నీలిమ, సమత హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్, ప్రొఫెసర్ నారాయణమూర్తి, తోట్లవల్లూరు, పమిడిముక్కల, ఉయ్యూరు, కంకిపాడు, పెనమలూరు, పామర్రు మండలాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేశారు. ప్రతి పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయ అధిపతులకు, ముఖ్య అతిథులకు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు.

DOCUMENT MISSING

I Shaik Rizvanpasha, S/o (Late) Shaik Subhani, aged about 27 years, R/o D.No. 18-4-40, 2nd Line, Lotus Land mark, Kedareswarapeta, Vijayawada, NTR District- 520003. AP

My Grand Parents (i.e. parents of my father) (1) Shaik Khadar Masthan, S/o Shaik Moula Saheb and (2) Shaik Ajeejunnisa W/o Shaik Khadar Masthan were purchased a property jointly from Shaik Karimulla S/o Shaik Imam Saheb on 01-04-2000 and the same was registered as Document No. 1707/2000 in Vijayawada District Registrar Office. This document contained 9 pages. Unfortunately the original 9th page of the document was lost by me on 14-01-2023 while I was proceeding for taking Xerox copies of the same in Satyanarayana Puram Police Station limits. When i Have noticed that he **Original 9th page of the document was missed.** I have searched then the surroundings but it is not trace out. It is need for transactions on the property. If any one found the document copy please inform above address.

Shaik Rizvanpasha,
Contact No: 8686810313, 9704247801.

గద్దల బుల్లయ్య ఆశయాల కోసం ఉద్యమించాలి : సిపిఎం

విస్సన్నపేట : గద్దల బుల్లయ్య 12 వర్ధంతి కార్యక్రమం విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామంలో శనివారం నిర్వహించారు. ముందుగా ఆయన స్థూపానికి బుల్లయ్య సతీమణి మరియమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పతాకాన్ని పార్టీ మండల కార్యదర్శి నాగరాజు ఆవిష్కరించారు. అనంతరం తాతకుంట్ల గ్రామ కార్యదర్శి గద్దల రాము అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై విస్సన్నపేట మండలంలో జరిగిన అనేక పోరాటాల్లో గద్దల బుల్లయ్య పాల్గొన్నారని గుర్తుచేశారు. తాతకుంట్ల గ్రామంలో అటవీ భూమి కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. తాతకుంట్ల గ్రామంలో జరిగిన అనేక ఉద్యమాల్లో పాల్గొని మరణించిన వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సయ్యద్ సాలార్, బుల్లయ్య, ముసలయ్య, రామచంద్రరావు, నాగులు, ఆదాం ఇలా ఎంతోమంది పార్టీ కోసం పనిచేసి చనిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గద్దల రామకష్ణ, గద్దల బుల్లి కుటుంబ సభ్యులు, పార్టీ సభ్యులు విస్సంపల్లి లోకేశ్వరరావు, కోలేటి రమేష్, జేమ్స్, ప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం వద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: ONGOLE
O.S NO. 614 / 2017

Between:
M/S Kapil chit funds (p) Ltd, REP BY ITS ASST. MANAGER,, ONGOLE
...PETITIONER /PLAINTIFF
V/s
M/S SRI MAHESWARI ENTERPRISES REP BY ITS MANAGING PARTNER, DAVALA NARAYANA RAO AND OTHERS'
...RESPONDANT'S/DEFENDANT'S

TO,
DEFENDANT-1
M/S Sree Maheswari Enterprises, Rep By its Managing Partner, S/o Satyannarayana, Occ.Doctor, R/o D.no. 9-67-46, Booradavari Street, Vijayawada, Krishna Dist.
DEFENDANT-2
Davala Narayana Rao, S/o Sathyanarayana, Occ: Doctor, R/o D.no. 9-67-46 Booradavari Street, Vijyawada, Krishna Dist.
DEFENDANT-4
Vutukuru. Shesha giri Rao, S/o V.R.K.Murthi, Occ: Business, Railway Contractor, R/o 41-10-3, Pillivari Street, Harinadhapuram, Krishna Lanka, Vijayawada, Krishna Dist.
DEFENDANT-5
Kathula kanaka Veeraiah, S/o Venkateswarav rao, Occ: Business, R/o Pava Jewellery's Shop no;11-49-360, P. Veeraswami Market Sivalyam Street, Vijayawada, Krishna Dist.
DEFENANT-6
Vutukuru Rada Krihna murthy, S/o Sehachalam, OCC.; Business, R/o H.No. 41-10-3, Pillivari Street, Harina dhpuram, Krishna Lanka, Vijayawada, Krishna Dist
DEFENDANT-8
K.S Nageswara Rao, Raghava Rao, Occ; Boiler Operator, R/o D. No. 1-3-50, 4 Pillars Center, Vidhyadharam, Vijayawada Krishna Dist.
DEFENDAR-9
Badugu Babu Rao, S/o Pichaih, Occ; HM.CSI Primary School, R/o.H.no.; 43-115-6, A.S Nagar, Vijayawada, Krishna Dist.

కోర్టువారి దావా సమను

పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తము తేది: **07-02-2023** వాయిదా ఉన్నది కావునా ఆరోజు ఉదయము **10:30** గంటలకు పైకోర్టువారి ఎదుట స్వయంగా గానీ లాయరు ద్వారాగానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలయును లేనియడల మీ పరోక్షమున సదరు దావా తీర్మానించబడునని తెలియజేయడమయినది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల తో)

వాయిదా:07-02-2023

O .నరశింహ శాస్త్రీ
K.గురుమూర్తి
వాది తరపున్యాయవాదులు, ఒంగోలు

గ్రామపంచాయతీ కార్యాలయం, సానారుద్రవరం

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. **తేది : 28-01-2023**

ఏలూరుజిల్లా, కలిదిండి మండలం, సానారుద్రవరం గ్రామపంచాయతీ యందు 2023-24 సం॥నకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకుగాను సీల్డు టెండర్లు ది. 09-02-2023 ఉదయం 10-30 గంలకు గ్రామపంచాయతీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పనివేళ యందు కోరి పొందవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	ఫిట్టర్, ఆఫీస్ వర్క్	01-04-2023 నుండి 31-03-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలం	1000/-
2.	ట్యాంక్ వాచర్	"	"
3.	స్వీపర్	"	"
4.	ఎలక్ట్రీషియన్	"	"

కార్యదర్శివారి నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిల్వలను బట్టి పేమెంట్ జరుపబడును.

సం/- శ్రీమతి నున్న రాజేశ్వరమ్మ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, సానారుద్రవరం
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

సం/- ఎ.రాఘవేంద్రరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, సానారుద్రవరం
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, తాడినాడ

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. **తేది : 28-01-2023**

ఏలూరుజిల్లా, కలిదిండి మండలం, తాడినాడ గ్రామపంచాయతీ యందు 2023-24 సం॥నకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకుగాను సీల్డు టెండర్లు ది. 10-02-2023 ఉదయం 11-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పనివేళ యందు కోరి పొందవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	ఫిట్టర్ పనులు -1 (ఒక్కరు)	01-04-2023 నుండి 31-03-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలం	1000/-
2.	స్వీపర్ పనులు -2 (ఇద్దరు)	"	"

కార్యదర్శివారి నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిల్వలను బట్టి పేమెంట్ జరుపబడును.

సం/- శ్రీ తాడి శ్రీనివాసరావు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, తాడినాడ
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

సం/- ఎ.రాఘవేంద్రరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, తాడినాడ
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, గోపాలపురం

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. **తేది : 28-01-2023**

ఏలూరుజిల్లా, కలిదిండి మండలం, గోపాలపురం గ్రామపంచాయతీ యందు 2023-24 సం॥నకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకుగాను సీల్డు టెండర్లు ది. 09-02-2023 మధ్యాహ్నం 02-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 03-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పనివేళ యందు కోరి పొందవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	ఫిట్టర్	01-04-2023 నుండి 31-03-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలం	1000/-
2.	స్వీపర్	"	"

కార్యదర్శివారి నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిల్వలను బట్టి పేమెంట్ జరుపబడును.

సం/- శ్రీ అనపర్తి వడ్డికాసులు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, గోపాలపురం
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

సం/- ఎ.రాఘవేంద్రరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గోపాలపురం
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, చినతాడినాడ

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. **తేది : 28-01-2023**

ఏలూరుజిల్లా, కలిదిండి మండలం, చినతాడినాడ గ్రామపంచాయతీ యందు 2023-24 సం॥నకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకుగాను సీల్డు టెండర్లు ది. 10-02-2023 మధ్యాహ్నం 02-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 03-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పనివేళ యందు కోరి పొందవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	స్వీపర్	01-04-2023 నుండి 31-03-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలం	1000/-

కార్యదర్శివారి నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిల్వలను బట్టి పేమెంట్ జరుపబడును.

సం/- శ్రీ గండికోట ఏసుబాబు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, చినతాడినాడ
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

సం/- ఎ.రాఘవేంద్రరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, చినతాడినాడ
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

తిరువూరు నగర పంచాయతీ

టెండరు నోటీస్

ఆర్ ఓసి నెం.**724/2022/ఇ1,** తేదీ **28-01-2023**

తిరువూరు నగర పంచాయతీ గడపగడపకు మన ప్రభుత్వం గ్రాంటు నుండి 14వ వార్డు నందు సిసి డ్రైన్ పనులు మరియు ఎస్ డబ్ల్యుఎం గ్రాంటు నుండి 9వ వార్డు డంపింగ్ యార్డు నందు సిసి రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయుటకు టెండర్లు పిలవడమైంది.

1) బిడ్ స్వికరణ కు ప్రారంభ తేదీ 29-01-2023 ఉదయం 11 గంటలకు
2) బిడ్ స్వికరణకు ఆఖరి తేదీ 04-02-2023 సాయంత్రం 4 గంటలకు.

కావున పనుల పూర్తి వివరమూలకు మరియు డౌన్‌లోడ్ కు www.tender.apeprocurement.gov.in చూడవచ్చునని తెలియజేయటమైనది.

కమీషనర్(ఎఫ్ఎసి)
తిరువూరు నగర పంచాయతీ

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత : సింహాద్రి

ప్రజాశక్తి-చల్లపల్లి

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్-జగనన్నకాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. చల్లపల్లిలోని ప్రధాన జగనన్న లేఔట్‌ను శనివారం ఆయన పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న నిధులు, వసతులను సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని కోరారు. జగనన్న కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పనలను వేగవంతం చేసిందన్నారు. కాలనీలో పూర్తయిన విద్యుత్తు లైన్ల పనులను ఆయన పరిశీలించారు. త్వరలో ఈ కాలనీలో విద్యుత్ లైన్ల ప్రారంభోత్సవం చేస్తామని ఎమ్మెల్యే రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఈఈ సిహెచ్ రాంబోట్లు తెలిపారు. వారి వెంట విద్యుత్ శాఖ అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఖాళీ స్థలాల లీజుపై అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి

ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో ఉన్న ఖాళీ స్థలాలను లీజుకు ఇచ్చే విషయంపై ఆర్టీసీ అధికారులు స్థానిక బస్ స్టేషన్‌లో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ అవనిగడ్డ డిపో పరిధిలోని వివిధ బస్ స్టేషన్లలో ఖాళీ స్థలాలను 15

మాట్లాడుతున్న జి.నాగేశ్వరరావు

సంవత్సరాల కాల పరిమితితో వ్యాపారస్తులకు, సంస్థలకు చట్టబద్ధమైన అనుమతించడిన ఏదైన వ్యాపారం చేసుకోవటానికి లీజుకు ఇవ్వడానికి నిర్ణయించామన్నారు. చల్లపల్లి బస్ స్టేషన్ ఆవరణలోని ఖాళీ ప్రదేశం, మోపిదేవి, కూచిపూడిలోని ఖాళీ స్థలాలను టెండరు పద్ధతి ద్వారా లీజుకు ఇస్తున్నామన్నారు. ఆసక్తి గల వ్యాపారులు ఆన్లైన్ ద్వారా టెండర్ దాఖలు చేసుకోవాలి సూచించారు. వ్యాపారస్తులు లేవనేత్తిన అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ ఇంజినీర్ జగదీశ్, ఇన్‌ఛార్జి డిపో మేనేజర్ పెద్దిరాజు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలక్ష్మి, మెకానికల్ ఫోర్ మాన్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలు పట్టివేత

గన్నవరం(హనుమాన్‌జంక్షన్) : బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో వీధి కుక్కల బెడద అధికంగా ఉండి గ్రామస్తులు రహదారిపై నడిచేందకు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ పిల్లా అనిత రామారావు సిబ్బంది ద్వారా ప్రత్యేక వాహనంలో కుక్కలను పట్టుకుని నిర్మానుష్య ప్రదేశంలో వదిలే ఏర్పాటుచేశారు. మూగ జీవాల చట్టం అనుసరించి నిపుణులైన వ్యక్తుల చేత కుక్కలను జాగ్రత్తగా పట్టుకుని ప్రత్యేక వాహనం సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లి నిర్మానుష్య ప్రదేశంలో వదిలినట్లు సర్పంచ్ పిల్లా అనిత రామారావు తెలిపారు.

బ్రెయిలీ వంతెన మనుగడ ప్రశ్నార్థకం ?

ప్రజాశక్తి - మొవ్వ

మట్టి తోలకందార్ల స్వార్థానికి బ్రెయిలీ వంతెన మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. స్కూలు బస్సులు, ప్రజా రవాణా వాహనాలకు సైతం ప్రయాణానికి అనుమతి లేని బ్రెయిలీ వంతెనపై అడ్డంగా ఉంచిన స్టాప్ ఇనుప గడ్డర్లను రాత్రికి రాత్రి తొలగించి బ్రెయిలీ వంతెనపై నుండి మట్టిలోడుతో ఉన్న హెవీ టిప్పర్లు యథేచ్ఛగా తిరుగుతూ వంతెన రక్షణను ఫణంగా పెట్టి మట్టి మాఫియా బరితెగించారు. ఈ ప్రాంతంలో తీవ్ర చర్చనీయాంశమైన ఈ ఘటనపై సేకరించిన వివరాలిలా ఉన్నాయి. నిడుమోలు - చినముత్తేవి -కూచిపూడి రహదారిలో ఐనంపూడి డ్రెయిన్ పై ఉన్న పాత వంతెన కూలిపోవడంతో స్థానిక ఎంఎల్‌ఎ చొరవతో సుమారు ఆరు నెలల క్రితం బ్రెయిలీ వంతెన నిర్మించి షరతులతో రాకపోకలు పునరుద్ధరించారు. ఇదే సమయంలో వంతెనపై భారీ వాహనాలు, ప్రజారవాణా వాహనాలను సైతం నిషేధించి రక్షణగా ఇరువైపులా ఇనుప గడ్డర్లు ఏర్పాటు చేశారు. దీంతో మచిలీపట్నం నుండి మొవ్వ వరకూ తిరిగే ఆర్టీసీ బస్సులు చినముత్తేవి నుండే వెనక్కి తిరుగుతున్నాయి. స్కూల్ బస్సులు సైతం వంతెన వరకే ప్రయాణం సాగిస్తున్నాయి. పరిస్థితి ఇలా ఉండగా సోమవారం రాత్రి వంతెన రక్షణకు ఏర్పాటు చేసిన ఇనుప గడ్డర్లను తొలగించి మట్టి లోడుతో ఉన్న హెవీ టిప్పర్లు వంతెనపై నుండి రాకపోకలు సాగించాయి. మంగళవారం మధ్యాహ్నం మట్టి లోడుతో ఉన్న హెవీ టిప్పర్లు వంతెన వద్దకు రాగా గ్రామస్తులు

శిథిలావస్థలో వంతెన, అయినా భారీ వాహనాల రాకపోకలు

అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా ప్రదేశానికి చేరుకుని టిప్పర్‌ను స్టేషను కు తరలించడంతో పరిస్థితి సద్దుమణిగింది. గూడూరు మండలం తుమ్మలపాలెం నుండి కూచిపూడికి మట్టి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజా రవాణా, స్కూల్ పిల్లల వాహనాలకు అనుమతి లేని బ్రెయిలీ వంతెనపై రక్షణ కోసం ఏర్పాటుచేసిన ఇనుప గడ్డర్లను సైతం నిర్భీతిగా తొలగించి రాకపోకలు సాగించి వంతెన మనుగడ ప్రశ్నార్థకం చేసిన అక్రమార్కులపై సంభందిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాషా, ఎమ్మెల్యే కొడాలి నాని

ఉగాదికి టిడ్కో ఇళ్లు పంపిణీ : కొడాలి

ప్రజాశక్తి-గుడివాడ

జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్నాయని, దీంతో పాటుగా మౌలిక వసతులు కల్పనకు అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు ఉగాది సమయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), జిల్లా కలెక్టర్ పి.రంజత్‌బాషలు అన్నారు. శనివారం స్థానిక రూరల్ మండలంలోని మల్లయ్యపాలెం జగనన్న హౌసింగ్ లే-అవుట్‌ను వారు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ లబ్ధిదారుల సౌకర్యార్థం లే-ఔట్‌లో ఏర్పాటు చేసిన వివిధ మౌలిక సదుపాయాలను అధికారులతో కలిసి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, మున్సిపల్, రెవిన్యూ, శాఖల ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సంచార పశు ఆరోగ్య సేవ వాహనం ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ

వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాన్ని శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా పశు సంవర్ధక శాఖధికారి డాక్టర్ కె.చంద్రశేఖరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రూ. 70లక్షల విలువగల వాహనాన్ని జివికె సంస్థ ప్రతిలా రూ.1.9 లక్షలు మెయింటెనెన్స్‌కు అందించడం అభినందనీయమన్నారు. ఈ వాహనం పశువైద్యం కోసం రైతు ఇంటి ముందు అత్సవసర సేవలు చేయడం జరుగుతుందన్నారు. 1962 టోల్ ఫ్రీ నంబర్ ఫోనుచేస్తే వాహనం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు డాక్టర్ నరసింహరావు, డాక్టర్ టి.మాధవరావు, సహ సంచాలకులు డాక్టర్ చిన్న వెంకటరెడ్డి, సహయ వైద్యులు హరికృష్ణ, హనుమంతరావు, వేణు, చింతయ్య, లతాశ్రీ, రమ్య, జయంత్ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ చంద్రశేఖరరావు

వ్యక్తి వికాసం, నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం-నైపుణ్య అభివృద్ధిపై రెండు రోజులు శిక్షణ కార్యక్రమం ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైంది. కళాశాల

మాట్లాడుతున్న యు.శ్రీనివాస్

ప్రిన్సిపాల్ డాక్టర్ డి. ఉమారాణి అధ్యక్షత వహించారు. విశ్రాంత వైమానిక దళ అధికారి యు.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను ఎంతో అద్భుతంగా ఆవిష్కరించుకోవాలన్నారు. ప్రతిరోజూ ఐదు ఆంగ్ల పదాలు నేర్చుకోవాలన్నారు. రోజుకు రెండు నిమిషాలు ఇంగ్లీష్‌లో మాట్లాడాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పబ్లిక్ స్పీకింగ్ చూసి, విని నేర్చుకోవాలన్నారు. స్టేజీ ఫియర్‌ను క్రమబద్ధంగా పోగొట్టుకోవాలన్నారు. చేయాల్సిందేకాదు...అంతకంటే ఎక్కువ చేయడమనే బాధ్యత మిమ్ములను సమాజంలో ఉన్నతికి చేర్చి గుర్తింపు తెస్తుందనే విధానాన్ని 'థింక్ అవుట్ ఆఫ్ ది బాక్స్ క్లియర్' ద్వారా వివరించారు. కౌటిల్యుడు చెప్పినట్లు తేనెటీగ మకరందాన్ని ఒకే పువ్వు నుండి కాకుండా ఎక్కువ పూవుల నుండి సేకరించినట్లు మన పొదుపు ఒకే దానిపై కాకుండా భిన్నంగా వివిధ అంశాలపై పెట్టుబడులు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాహుల్‌కు భద్రత కల్పనలో విఫలం : కొడమంచిలి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఏదేమైనా కాశ్మీర్ లోయలో రాహుల్ గాంధీ యాత్ర ముగింపు సభ నిర్వహించి తీరుతారని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడమంచిలి చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ చేరుకుని బహిరంగ సభలో ప్రసంగిస్తారు. యాత్ర కాశ్మీరులో ఈ నెల 30న ముగియనుందన్నారు. కాశ్మీర్ లోయకు యాత్ర సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చే భద్రతలో లోపం కనబడుతుందని తెలిపారు. పోలీసులు సైతం కనిపించకుండా పోతున్నారన్నారు. భద్రత లోపం సృష్టిస్తూ, రాజకీయాలు చేస్తున్న కేంద్రం నాయకులను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ఇంటి పన్ను వసూళ్లపై సమీక్ష

ప్రజాశక్తి-అవనిగడ

అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి ఇంటి పన్ను వసూళ్లపై డిపిఒ నాగేశ్వర నాయక్, డి ఎల్ పి ఓ జ్యోతిర్మయి ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సమీక్ష నిర్వహించారు. మొత్తం ఆరు మండలాలకు సంబంధించి రూ.7.106 కోట్లు వసూలు చేయాలని లక్ష్యం పెట్టుకోగా ఇప్పటివరకు రూ.2.67 కోట్లు మాత్రమే వసూలైనట్లు తెలిపారు. దీనిని మరింత వేగవంతం చేసి లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులు సూచించగా పంచాయతీల వారీగా ఇంటి పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథపల్లి కార్యదర్శి కందుల గోవింద్ సొమ్మసిల్లి పడిపోయారు. ఆయనను హుటాహుటిన వైద్యశాలకు తరలించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంపై కూడా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్పృహతప్పిపోయి పడిపోయిన పంచాయతీ కార్యదర్శి గోవింద్

ట్రోఫీతో కెబిఎన్ కళాశాల క్రీడాకారులు, యాజమాన్యం

కృష్ణా వర్సిటీ హ్యాండ్‌బాల్ మహిళా విజేత కెబిఎన్

•ద్వితీయ స్థానంలో 'స్టెల్లా' • తృతీయ స్థానంలో వికాస్ కళాశాల

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల హ్యాండ్‌బాల్ (మహిళల) టోర్నమెంట్ విజేతగా కేబీఎన్ కళాశాల నిలిచింది. ద్వితీయ స్థానంలో స్టెల్లా మహిళా కళాశాల, తృతీయ స్థానంలో వికాస్ కళాశాలలు వరుసగా విజయాలను అందుకున్నాయి. కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళా హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం పరిధిలోని పలు కళాశాలలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకూ ఏకదాటిగా పోటీలు కొన సాగాయి. వివిధ కళాశాలల మహిళా జట్లు తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. రాత్రి జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు ముఖ్యఅతిథిగా హజరై బహుమతులను అందించారు. వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డీ హేమచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో యువతకు మనోధైర్యం : క్రీడలతో యువతకు మనోధైర్యంతో పాటుగా జీవితంలో రాణించే అద్భుతమైన శక్తియుక్తులు సొంతమవుతాయని విజయవాడ అడిషనల్ పోలీస్ కమిషనర్ కే శ్రీనివాసరావు అన్నారు. కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో ఉదయం జరిగిన ప్రారంభోత్సవం సభకు అడిషనల్ పోలీస్ కమిషనర్ కే శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కే. శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలలో రాణించే యువత జీవితంలో దేనినైనా ఎదుర్కొనే ధైర్యాన్ని పొందుతారన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలకు సమయాన్ని కేటాయించాలన్నారు. విద్యార్థులు క్రీడల ద్వారా మంచి అవకాశాలను సైతం పొందవచ్చన్నారు. తాను ఇదే కళాశాలలో చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నట్లు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే కాకుండా క్రీడా సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలన్నారు. కేబీఎన్ కళాశాల 57 సంవత్సరాలుగా క్రీడా రంగాన్ని ప్రోత్సాహిస్తుందని వివరించారు. అనేక మంది కళాశాల నుంచి పరిచయమైన విద్యార్థులు అద్భుతమైన స్థానాలను కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వివిధ కళాశాలల క్రీడా విభాగ అధ్యాపకులు, కోచ్‌లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు : ఎస్ఇ

ప్రజాశక్తి-విజయవాడ : సెలవు రోజు అయిన ఆదివారం కూడా విద్యుత్ బిల్లులు కట్టించుకోవడం జరుగుతుందని, అందరూ ఇటువంటి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఇ ఎ. మురళి మోహన్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యదావిధిగా పని చేస్తాయన్నారు. నేరుగా ఇంటి వద్ద నుంచే విద్యుత్ బిల్లులు చెల్లించే సదుపాయం కలదన్నారు.

కొండ ప్రాంతాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 44 డివిజన్‌లోని కొండ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అహర్నిశం కృషి చేస్తున్నట్లు 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. శనివారం డివిజన్‌లోని వడ్డెర వారి కొండపైన ఉన్న నాగేంద్ర స్వామి గుడి వద్ద రూ. 12 లక్షల వ్యయంతో 100 మీటర్ల మేరకు వాల్ రైజింగ్, అలాగే 20 మీటర్ల రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ రత్నకుమారి లాంఛనంగా పనులను ప్రారంభించారు. వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు, వైసిపి సీనియర్ నాయకులు వీరంకి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా ఉయ్యూరు బాలోత్సవం

ఉయ్యూరులో బాలోత్సవం పిల్లల పండుగ-2023 శ్రీ శ్రీనివాస విద్యాసంస్థల కళాశాలలో శనివారం ప్రారంభమైంది. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా కృష్ణ, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు జానపద నృత్యాలు, కోలాటం, చిత్రలేఖనం వ్యాసరచ కథారచన, మట్టితో బొమ్మలు తయారీ, వ్యక్తిత్వం, కథలు చెప్పటం, దేశభక్తి గీతాలు వంటి కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు

వివిధ అంశాల్లో పోటీలు, బహుమతులు, ప్రశంసా పత్రాల ప్రదానం

వైసిపిలో డిష్యూం...డిష్యూం...

వైసిపి నేతల్లో విభేదాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో వారి మధ్య విభేదాలు ముదురి పాకాన పడుతున్నాయి. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో పుట్టలో పాముల్లా ఇవి ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఒకరినొకరు బహిరంగంగా దుర్భాషలాడుకోవడం, దాడులు చేసుకోవడం, సవాళ్లు విసురుకోవడం వంటివి ఆ పార్టీ అధిష్టానానికి తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. ఆపార్టీ శ్రేణులను కలవరపాటుకు గురిచేస్తున్నాయి.



తాజాగా నాగాయలంక మండలం రేమాలవారిపాలెంలో శనివారం నాబార్డు చైర్మన్ కె.వి.షాజీ కార్యక్రమం అనంతరం మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్‌బాబు అనుచరులు బాహాబాహీకి దిగారు. ఎంపి, ఎంఎల్‌ఎ సమక్షంలోనే పరస్పరం తోసుకుంటూ చెప్పులతో కొట్టుకున్నారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘటనపై ఎంఎల్‌ఎ సింహాద్రి స్పందిస్తూ...ఎంపికీ, తనకూ మధ్య ఎటువంటి విభేదాలు లేవని ప్రకటించినా ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. ఎంపి, తాను ఇద్దరం కలిసి పనిచేస్తునామని, ఎంపి బాలశౌరి వెంట వచ్చిన గరికిపాటి శివ కారణంగా తోపులాట జరిగిందని, శివ అనే వ్యక్తి వైసిపిలో ఉంటూ టిడిపి వారి కోసం పనిచేస్తున్నాడని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అవనిగడ్డ పర్యటనకు వచ్చిన సందర్భంలో ఎంపి, ఎంఎల్‌ఎ అనుచరుల మధ్య నెలకొన్న ఫ్లెక్సీల వివాదమే మరోసారి బాహాబాహీకి కారణమనేది బహిరంగ రహస్యం. ఈ ఘటనను చిత్రీకరిస్తున్న ఓ జర్నలిస్టు కెమెరాను ఎంఎల్‌ఎ అనుచరులు లాక్కుని ధ్వంసం చేయడం ఖండించాల్సిన అంశం. బాధ్యత గల ప్రజాప్రతినిధుల సమక్షంలోనే అనుచరులు రోడ్డున పడి కొట్టుకుంటుంటే మీడియా కళ్లు మూసుకుని ఉండాలేమో !

అలాగే ఎంపి బాలశౌరికీ, మచిలీపట్నం ఎంఎల్‌ఎ పేర్ని నానికీ మధ్య నెలకొన్న విభేదాలు కూడా పలు సందర్భాల్లో బయటపడ్డాయి. మచిలీపట్నంలో జరిగిన పలు కార్యక్రమాల్లో వారి అనుచరులు ఒకరికొకరు దుర్భాషలాడుకున్న సందర్భాలున్నాయి. పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికీ ఎంపి బాలశౌరి, ఎంఎల్‌ఎ పేర్ని ఎడమొహం పెడమొహంగానే ఉంటున్నారు.

వీక్షణం

ఇటీవలే మాజీ మంత్రి, వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను "నువ్వెంతంటే నువ్వెంత" అంటూ ఒకరికొకరు దుర్భాషలాడుకున్నారు. బస్తీమే సవాల్ అంటూ కార్యకర్తల సమక్షంలోనే తిట్టుకున్నారు. వైసిపి విజయవాడ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్ ఇంటి వద్ద జరిగిన ఈ ఘటనలో వెలంపల్లి...."నా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆకుల శ్రీనివాస్‌ను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వద్దకు తీసుకెళ్లడానికి నువ్వెవరు? నువ్వేమైనా పోటుగాడివా" అంటూ పరుష పదజాలంతో దూషించడం, దీంతో సామినేని..."పార్టీలో నేను సీనియర్ లీడర్‌ను, నీలా పదవి కోసం పార్టీలు మారలేదు, మూడు పార్టీలు మారిన ఊసరవెల్లివి నువ్వు, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు, నువ్వెంటి నాకు చెప్పేది?" అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం, అక్కడే ఉన్న వైసిపి నేత దేవినేని అవినాష్, మరికొందరు నేతలు వారికి సర్ది చెప్పడం జరిగిపోయాయి.

ఇక 'మైలవరం పంచాయితీ' కూడా వైసిపికి తల బొప్పి కట్టేలా చేస్తోంది. ఈ నియోజకవర్గంలో మంత్రి జోగి రమేష్, ఎంఎల్‌ఎ వసంత కృష్ణ ప్రసాద్ రెండు గ్రూపులు విడిపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్వయంగా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసినా మళ్లీ కుంపట్లు రగులుతూనే ఉన్నాయి.

గన్నవరం నియోజకవర్గంలో టిడిపి ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీమోహన్ వైసిపి తీర్థం పుచ్చుకున్నా ఆ నియోజకవర్గంలో వైసిపి మూడు గ్రూపులుగా విడిపోయింది. ఎంఎల్‌ఎ వంశీ, సీనియర్ నేత దుట్టా రామచంద్రరావు, వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి వంశీపై ఓటమిపాలైన యార్లగడ్డ వెంకట్రావు గ్రూపులుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఆరోపణలు, పరస్పరం ఫిర్యాదులు చేసుకుంటున్నారు.

ఇలా వైసిపి ప్రజాప్రతినిధులు, నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరడం పార్టీలో ఆధిపత్య పోరుకు నిదర్శనంగా ఉన్నాయి. ఐదేళ్లు సక్రమంగా పాలించి తమ తమ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ప్రజలు వారిని ఎన్నుకున్నారు. కానీ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా స్వయానా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, వారి అనుచరులే పరస్పరం దాడులు చేసుకోవడం, సవాళ్లు విసురుకోవడం, బాహాబాహీకి దిగుతుండడం వంటి సంఘటనలతో ప్రజా సమస్యలు, అభివృద్ధి వంటివి పక్కదారి పడుతున్నాయనేది వాస్తవం.

- ఎం.బి.నాథన్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకె...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.